కథ

ఆదివారం.

**ఇంత మహాన ంలో నేను చూడని తెలుగు సినిమా లేకపోవడం వింతగా వుంది. బోరుకొ తోంది. చదివేందుకు బుక్స్ కూడా ఏమీ లేవు.**

ఫ్రెండ్స్ దగ్గరకెళ్దామంటే అర్జంట్ తి పనికా తోనే గడిపి వచ్చాను కదా, మళ్ళీ వెళ్తున్నే తల పోతే పోజులు కొడతారు.

# ఎవరో?

పోనీ హిందీ సినిమా ఏమైనా చూద్దామ న్నే, పక్కన కూర్చున్నవాళ్ళ హావభావాల్ని చ స్తూ అలాగే మనం యాక్ట్ చెయ్యాలే తప్ప నకి సొంతంగా ఒక్కముక్క అర్థం కాదు కదా!

హైదరాబాద్‌లో ఉంటే హిందీ ఈజీగా వ స్తుం దని అందరూ అంటుంటే నిజమేనేమో అ కునే వాడిని, ఇక్కడికొచ్చి మూడు సంవత్స వు తున్నా ఒక్కముక్క రాలేదు. ఎంతాలోచి నా రోజు గడవడమెలానో అంతుపట్టడం లేదు.

బైక్ స్టార్ట్‌చేశా, అది ఎటువెళ్దామంటే అ వెళ్ల డానికి రడీ అయి. ఆదివారం కావడం వల్ల ఫిక్ పెద్దగా లేదు.

ఓ బుక్‌షాపు ముందు రోడ్‌మీద సెకండ్ ండ్ బుక్స్ పెట్టి అమ్ముతున్నారు. బైక్ పక్కనే పా చేసి ఓ పదినిముషాలు చూశా, మంచి బుక్స్ పైనా దొరుకుతాయేమోనని. బోలెడు పుస్తకాలు యి. కానీ నాకు నచ్చలేదు. నచ్చనివి బుక్స్ కాద స్టైల్ వాడు చెప్పే రేటు. ప్రింటెడ్ రేటు మీద 20 శాతం డిస్కౌంట్ ఇస్తానంటున్నాడు. 'ఈ మాత్రం డిస్కౌంట్ కొత్త పుస్తకాల మీద గాడా ఇస్తారు' అనుకుంటూ ఏమి చేయాలా అ ఆలో చించా- వెంటనే గుర్తొచ్చింది. ఓ ఇరవై నిమి షాల్లో కోఠీ చేరా. నాలాంటి చాలామంది తమకు కాలసిన బుక్స్ కోసం రోడ్ మీద బారులుతీరి నిలుచుని చూస్తున్నారు. ఓ గంట సుదీర్ఘ అన్వేషణ తరువాత నాకు నచ్చిన పుస్తకం నచ్చిన ఖరీదులో దొ కింది. హమ్మయ్యా ఇవ్వాల్టికి ఫుడ్ దొరికినట్లే నుకుని ఆ పుస్తకాన్ని పుచ్చుకుని బయల్దేరా.

మధ్యాహ్నం లంచ్ చేసి బుక్ తెరిచా. చదు వుతూ ఉంటే ఇంటరెస్ట్ పెరుగుతోంది. ఓ నలభై పేజీలు చదివిన తరువాత గమనించా, పెన్సిల్‌తో మార్జిన్లో ఎవరివో అక్షరాలు. స్వచ్ఛమైన తెలుగు మన సును కదిలించేలా రాసివున్న ఆ వాక్యాలు ముత్యాల పదుసల్లా ఉన్నాయి. పేపర్ బాధపడుతుందేమో అన్నట్లు ఎంతో సున్నితంగా రాసిన వారెవరో?

పుస్తకం చదవడం పక్కన పెట్టి పేజీలు తిప్పడం మొదలుపెట్టా.



ఎవరు రాశారో అద్భుతంగా ఉన్నాయి ఆ వ్యక్తి భావ నలు. అలా రాసింది ఎవరో తెలిస్తే ఎంత బాగుం టుందో అన్న ఒక అర్థంలేని ఆలోచన కలిగింది. నా ఆలోచనకి నేనే నవ్వుకుని ఇంకా పేజీలు తిప్పా.

హఠాత్తుగా ఒకచోట కనిపించింది- ఒక పేరు 'సువర్ణ' అని!


అక్షరాలు చూసినప్పుడే అనుకున్నా అవి రాసింది అమ్మాయే అయి ఉండవచ్చని. అంత ఓపిగ్గా, అంత సుకుమారంగా రాసే మగసన్నాసులు ఈ కాలంలో ఎవరున్నారు?

ఏదో పేరున్నంతమాత్రాన ఆ పేరువాళ్లే అవన్నీ రాసారని నమ్మకమేమిటి? చిన్న సందేహం. ప్రక్క పేజీలోనే ఒక అడ్రస్ కూడా కనిపించింది. ఇది ఎవరో కావాలని ఆడుతున్న ఆటలా వుంది. సరే, ఎలాగూ మనకూ ఏమీ పని లేదుగా, ఈ వ్యవ హారం ఏమిటో తేల్చుకుందాం అనిపించింది.

మరుక్షణం నాకు ఆ పుస్తకం, దాన్లో ఆమె రాసిన కామెంట్స్, ఎంతగానో నచ్చాయనీ, తనతో పరి చయం చేసుకోవాలని వున్నదనీ ఉత్తరం రాయడం మొదలెట్టా.

ఎవరో చేస్తున్న ప్రాక్టికల్ జోక్‌లా తెలిసి తెలిసీ ఓ బకరానౌతున్నానా అని ఒక పక్క మనసు పీకు

కె.యస్.వరప్రసాద్



## టీవీల జలకాలాట

**ఈ** టీవీలు చూస్తే మీకేమనిపిస్తోంది? ...ళ్లల్లో నుంచి సరాసరి సముద్రంలో జలకాలాడడానికి వచ్చాయనుకుంటున్నారా? ఎంతమాత్రం కాదండి. వాయ... జపాన్‌లోని షియోమషి ప్రాంతంలో నవంబర్ 13న టీవీలు తీసుకెళ్తున్న కంటైనర్ షిప్ షెన్డానించి ఇవి పడి... యాయిట. వందలాది టీవీలు ఇలా సముద్రతీరాన నిరుపయోగంగా పడి ఉన్నాయి. తమకి ఎప్పుడు మోక్షం కలి... స్తారా అని ఈ టీవీలు ఎదురుచూస్తున్నాయి.

తూనే వుంది. సమాధానం వస్తుందని ...మాత్రం ఆశ లేకపోయినా నా ప్రమేయం పెద్దగా ...కుండానే లెటర్ పూర్తికావడం, దాన్ని పోస్ట్‌లో ... ...య్యడం జరిగిపోయాయి.

★ ★ ★

లెటర్ రాసి వారం కావొస్తుంది. ...మాత్రం ఆధారం లేని ఆశతో ఎదురుచూస్తున్నా ...నికి తప్ప కుండా ఏదో ఒక జవాబు వొస్తుందని. ...తే, అను కోకుండా రేపే బిజినెస్ పని మీద యూ... ...ే వెళ్ళా ల్సిందిగా ఆర్డరు జారీ చేసింది మా కం... . వెళితే తన జవాబును నేను వెంటనే చూడలే... . కానీ వెళ్లక తప్పదు. గుండ్రటి అక్షరాల్తో అ... ...సే రాసి వున్న లెటర్ ఏదైనా వస్తే వెంట... నాకు ఈ-మెయిల్ పంపమని రూమ్‌మేట్‌ని ... ...మాలు కుని గుండెనిండా బాధతో, గూడు విడిచి ...యలు దేరా.

మాంచెస్టర్ చేరిన మూడోరోజు ఫ్రెం... నుండి ఈ-మెయిల్ వచ్చింది, నేను చెప్పిన లాం... లెటర్ వచ్చిందని. ఓ ఐడియా తళుక్కున మెరిసి... ...ి లెట ర్‌ని ఓపెన్ చేసి వెంటనే ఫాక్స్ చేయమ... ఫోను చేశాను రూమ్‌మేట్‌కి. అలా, ఎన్నాళ్ళనుం... ఎదు రుచూస్తున్న లెటర్‌ని అందుకున్నా. ఆ... అక్ష రాలు. ఆ పుస్తకంలో రాసింది, ఈరోజు ఆ ...లెటర్ రాసిందీ ఒకరే.

అలా మా ఉత్తర ప్రత్యుత్తరాలు మొదలయ్యాయి. కలం స్నేహం బలపడింది.

★ ★ ★

ఎనిమిది నెలల తరువాత మొదటిసారి ఆమెను చూసే భాగ్యం నాకు కలగబోతోంది.

ఇండియాకి బయలుదేరి వస్తున్నానంటే తను ఎయిర్‌పోర్ట్‌కి వస్తానంది. అక్కడ చేతిలో ఎర్రగులాబీల బొకే పట్టుకుని ఉంటుంది- అదీ నేనామెను గుర్తించే విధానం.

ఎయిర్‌పోర్ట్‌లో చాలామంది ఫ్లవర్ బొకేస్‌తో వస్తారు గనక వాళ్ళలో ఆమెను గుర్తుపట్టడం కష్టమవుతుందేమో అని అనుమానం వచ్చిందిగాని ఎలాగోలా కనుక్కోగలననే నా నమ్మకం.

లాంజ్‌లో నుండి బయటకొస్తూంటే ఎదురైందో అమ్మాయి. సాంప్రదాయానికి అద్దంపట్టేలా నిండుగా చీర కట్టుకున్న ఆ నీలికళ్ళ పడుచుపిల్ల- పెదవులపై చెరగని చిరునవ్వుతో, సిగ్గుతో ఎర్రబడ్డాయేమో అనిపించేలా వున్న చెక్కిళ్లతో, గాలికి రెపరెపలాడుతూ పైకెగురుతున్న నల్లని కురులను సవరించుకుంటూ, అమ్మాయంటే ఇలాఉండాలి అనేలా నడిచి వస్తుంటే, లయబద్ధంగా సంగీతాన్నందిస్తున్న ఆమె గజ్జల సవ్వడి వింటూ నన్ను నేను మరిచిపోయా. పేరుకు తగ్గట్టే బంగారంలా మెరిసిపోతున్నది. కలలోలా నడుస్తూ చిరునవ్వుతో ఆమెని పలకరించబోయేంతలో ... నన్ను చూడకుండా దాటి వెళ్ళిపోతుంటే ... గమనించా ఆమె చేతిలో గులాబీలు లేవని!

మరో విషయం కూడా హఠాత్తుగా గమని... ఆ ప్రక్కనే చేతిలో గులాబీలతో- ఆకు... తెల్లబడి జీవం లేనట్లున్న కురుల్తో, శ్రద్ధ ... పాలిపోయి ముడతలు పడిన ముఖం, కళ్లను ... టికి కనిపించనీయని సోడాబుడ్డి కళ్ళద్దాలు, ... ళ్లతో వున్న ఓ యాభైయ్యేళ్ళావిడ కూ... వుంది. చుట్టుపక్కల ఎర్రగులాబీలతో మరె... లేరు!

నవ్వొచ్చింది నాకు- నా ఊహల్ని, వాటిలోని ... రీత్యాన్ని తల్చుకుని. ఇన్ని దేశాలు తిరిగాను, ... ప్రపంచం చూశాను- గుండ్రటి అక్షరాలు ... వాళ్ళు అందంగా వుండాలని కాని, అందంగా ... వాళ్ళ మనసులు అందమైనవి కావాలని కానీ లే... కదా! పైగా, స్టాటిస్టికల్‌గా ఆలోచిస్తే, ఇవన్నీ ఒక... లోనే వుండడానికి అవకాశాలు చాలా తక్కువ. అంతేకాదు, అలాటివాళ్ళు కొందరున్నా, నాకు ప... చయమైన అమ్మాయి (?) వాళ్ళలో ఒకరైవుండే అవకాశాలు ఇంకా ఎంతో తక్కువ.

ఇలాటి విషయాల్లో ఇన్‌ట్యూషన్ బహుశా ఎప్పుడూ కరెక్ట్ కాదు!

ఒక్కక్షణంలో అప్పుడేం చెయ్యాలో అర్థమైంది నాకు. మరుక్షణం ఆమెవైపు నడిచా. ఆమెకు ద... రగా వెళ్ళి వొంగి ఆమె పాదాలకు నమస్కరించి నా పేరు చెప్పి ''మీరేకదా సువర్ణ! ఇన్నాళ్ళకి మిమ్మల్ని కలుసుకోగలిగినందుకు ఈ క్షణంలో నేను పొందుతున్న ఆనందాన్ని మీకెలా చెప్పాలో తెలియడంలేదు. బయలుదేరండి మనం వెళ్తూ మాట్లాడుకుందాం'' అన్నాను ఆమెతో.

ఆమె ముఖంలో పట్టరాని సంతోషం మెరిసింది. చిరునవ్వుతో కూడిన స్వరంతో ''ఇంతవరకూ నువ్వేమి చెప్పావో, ఎందుకు చెప్పావో ఒక్కముక్క కూడా నాకర్థం కాలేదు నాయనా! నేను అమెరికాలో మా అమ్మాయి దగ్గరకి వెళుతున్నా. ఫ్లైట్‌కి ఇంకా చాలా టైముందట. ఏమీ తోచక ఈ ఫ్లైట్ దిగి వచ్చేవాళ్ళని చూద్దామని వచ్చి ఇక్కడ కూర్చుంటే ఆ అమ్మాయెవరో- ఒక్కక్షణం ఈ పువ్వులు పట్టుకోండి ఆంటీ, నేను వెంటనే వస్తానని వెళ్లింది. బహుశా నువ్వు చెప్పిన సువర్ణ ఆమేనేమో'' అన్నదామె.

ఆమె పక్కనే కూర్చుని 'సువర్ణ' కోసం నా ఎదురుచూపు... క్షణ ప్రారంభించా. బహుశా నన్ను టెస్ట్ చేసేందుకు ఆమె ఈ ప్లాను వేసి ఏ పక్కనుంచో అబ్జర్వ్ చేస్తోందేమోనన్న ఆలోచనొకటి అప్పుడే మనసులో ప్రవేశించింది. అయితేనేం? నేను ఆ పరీక్షలో గెలిచినట్టే.